



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు 13





## 'సూర్య' కథనానికి స్పందన

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):** సూర్య కథనానికి జిహెచ్ఎంసి జల్ పల్లి అధికారులు స్పందించారు. ఆదివారం సూర్య దినపత్రికలో జిహెచ్ఎంసి గా మారిన ఇదే పరిస్థితి అనే శీర్షిక ప్రచురితం కావడంతో అధికారులు సోమవారం స్పందించి జల్ పల్లి సర్కిల్ పరిధిలో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో తొలగించి, శానిటేషన్ చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి జల్ పల్లి జోనల్ కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి పరిధిలోని ప్రాంతాలలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేల చర్యలు తీసుకుంటమన్నారు. స్థానిక ప్రజలు కూడా రోడ్లపై చెత్తను వేయకుండా ఉండాలని, రోడ్లపై చెత్త వేసిన వారిపై చర్యలు తీసుకొని, జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్లపై ఇష్టానుసారంగా పందులను వదిలితే చర్యలు తప్పవని, పందులు పెంచే యజమానులు వాటిని కాలనీలకు దూరంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోయిన్ ఉద్దీన్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ కుమార్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):** గాలిపటాలు ఎగురావేయడానికి చైనిస్ మాంజా ను ఉపయోగించవద్దు అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయించడం, నిల్వ చేయడం మరియు వాడటంపై ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణానికి, పక్షులకు మరియు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దారం గాలిపటాలు ఎగురవేసే సమయంలో

మిగతా 2లో

# అన్నిశాఖల అధికారుల ఆశీర్వాదం, అక్రమ వ్యాపారాలే మా నినాదం

- నిర్భయంగా, నిబంధనల ఉల్లంఘన, అధికారుల మాటున అడ్డగోలు దందాలు
- మండలంలో ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న ఇటుక బట్టీలు
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు
- అనుమతుల్లేకుండా బోర్లు, కరెంట్ కనెక్షన్లు, బాల కార్మికులతో వెట్టిచాకిరీ
- మైనింగ్, రెవెన్యూ, ఫారెస్ట్, అండర్ గ్రౌండ్ శాఖల్లో సమన్వయ లోపం..
- ఇదే అదనుగా రెచ్చిపోతున్న ఇటుక తయారీ వ్యాపారులు
- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

2 లో



విద్యకు దూరమై వెట్టిచాకిరిలో మగ్గుతున్న బాల కార్మికులు

మండలంలో ఇటుక బట్టీలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. కుల్కచర్ల మండలంలో మొత్తం సుమారు 15 నుండి 20 ఇటుక బట్టీలకు అనుమతులు లేవు. రూల్స్ ఏవీ పాటించకుండా అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్, రెవెన్యూ, ఫారెస్ట్, అండర్ గ్రౌండ్ వాటర్ శాఖల మధ్య సమన్వయ లోపంతో కొనసాగిస్తున్న అక్రమ వ్యాపారులు. కుప్పలు కుప్పలుగా అక్రమ కలప ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః



ఇటుక కాల్చేందుకు వాడుతున్న అక్రమ కలప



## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

2 లో

## యూరియాకు ఎలాంటి కొరత లేదు

### జిల్లా అధికారులతో మంత్రి తుమ్మల




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా తీసుకున్న యూరియా విక్రయాలపై ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సోమవారం యూరియా నిల్వలు, విక్రయ కేంద్రాలు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్ లతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

మంగళవారం
30 డిసెంబర్ 2025

## అన్నిశాఖల అధికారుల ఆశీర్వాదం,

# అక్రమ వ్యాపారాలే మా నినాదం





కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః మండలంలో ఇటుక బట్టీలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. కుల్కచర్ల మండలంలో మొత్తం సుమారు 15 నుండి 20 ఇటుక బట్టీలకు అనుమతులు లేవు. రూల్స్ ఏవీ పాటించకుండా అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్, రెవెన్యూ, ఫారెస్ట్, అండర్ గ్రౌండ్ వాటర్ శాఖల మధ్య సమన్వయ లోపంతో కొనసాగిస్తున్న అక్రమ వ్యాపారులు. కుప్పలు కుప్పలుగా అక్రమ కలప ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని అల్లాపూర్, రాంరెడ్డి పల్లి, పటేల్ చెరువు తండా, గండి చెరువు, తిరుమలాపూర్, కుల్కచర్ల ఘనాపూర్, అంతారం, పుట్టా పహాడ్, ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. బట్టీల ఏర్పాటుకు మైనింగ్ శాఖ నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి ఉన్నా వ్యాపారులు అవేవీ పట్టించుకోవడం లేదు. అక్రమంగా ఇటుబట్టీలను ఏర్పాటు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాల్టా చట్టానికి విరుద్ధంగా ఇటుకల తయారీ స్థావరాలలో యథేచ్ఛగా బోర్లు వేస్తున్నారు. ఇటుకబట్టీల్లో ఉపయోగించే కలపలో కొంత మొత్తం అధికారికంగా తెచ్చుకొని మిగతా కలపను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయంలో ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. తమ కళ్ల ముందే ఇటుకబట్టీలు నడుస్తున్న పంచాయతీ సెక్రటరీలు, రెవెన్యూ అధికారుల పట్టించుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలు పెట్టి మట్టి తవ్వకాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల బట్టీల నిర్వహణకు విద్యుత్ శాఖాధికారులు త్రీఫేస్ కరెంట్ కనెక్షన్స్ ఇస్తుండడం గమనార్హం.

**విద్యకు దూరమై వెట్టిచాకిరిలో మగ్గుతున్న బాల కార్మికులు**

ఇటుక బట్టీలను తయారు చేయడానికి ఛత్తీస్ గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్ర, నుంచి కార్మికులను తెచ్చి బట్టీల్లో పనులు చేయిస్తున్నారు. తక్కువ రేటుకు ఎక్కువ పని చేయిస్తున్నారు. కార్మికుల పిల్లలు కూడా పనిలో పెట్టుకుంటూ వారితో వెట్టిచాకిరీ చేయిస్తు బాలకార్మికులుగా బతుకుతున్నారు.

**అక్రమ వ్యాపారానికి (గృహజ్యోతి) ఉచిత విద్యుత్తు..**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు బాసటగా నిలవాలని ఉద్దేశంతో గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు అందిస్తుంటే, దాన్ని ఆసరాగా తీసుకున్న అక్రమ వ్యాపారులు ఉచిత విద్యుత్తును విచ్చలవిడిగా వాడుకుంటున్నారు. త్రీఫేస్ కరెంట్ ద్వారా మట్టికి అవసరమయ్యే బోరు మోటార్లకు అక్రమంగా విద్యుత్తును వినియోగిస్తున్నారు. నామమాత్రపు పర్యవేక్షణలతో విద్యుత్తు అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇబ్బందుల్లో స్థానికులు.. ఎక్కడబడితే అక్కడ బట్టీలు ఏర్పాటు చేస్తుండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటుకలు తీసుకెళ్లేందు వస్తున్న ట్రాక్టర్లతో రోడ్లన్నీ గంతలమయంగా మారుతున్నాయని వారు వాపోతున్నారు. పరిమితమైన బరువుతో బీటీ రోడ్లు విధ్వంసం అవుతున్నాయి. ట్రాక్టర్ల రాకపోకలతో ఎగిసిపడుతున్న దుమ్ముతో అవస్థలు పడుతున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వెలుస్తున్న ఇటు బట్టీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్న్యూస్ (డిసెంబర్29) : ప్రజావాణిలో ప్రజలు స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు అందించే వినతులను శాఖల వారీగా స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. మొత్తం 40 దరఖాస్తులు అందినట్లు చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపరిండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**యూరియా కొరత లేదు..**

జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని యూరియా పంపిణీ కేంద్రాలకు అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని చెప్పారు. రైతులకు సౌకర్యవంతంగా, క్రమబద్దంగా యూరియా పంపిణీ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారరు. రైతులకు స్పష్టంగా కనిపించేలా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. విక్రయ కేంద్రాలకు యూరియా సరఫరా తగినంతగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడ అంతరాయం లేకుండా స్టాక్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని చెప్పారు. యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా చేపడతామని చెప్పారు.



# చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి...

మెడకు లేదా శరీర భాగాలకు తగిలితే తీవ్రమైన గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని ఎస్పీ గుర్తు చేశారు.జిల్లాలోని ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ఎక్కడైనా నిషేధిత చైనీస్ మాంజా కనిపిస్తే వెంటనే వాటిని సీజ్ చేయడమే కాకుండా సంబంధిత విక్రేతలపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ గారు హెచ్చరించారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఆమె వ్యాపారులకు సూచించారు. పర్యావరణ హితమైన, సురక్షితమైన నూలు (కాటన్) దారాలను మాత్రమే విక్రయించాలని మరియు కొనుగోలు చేయాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ఇట్టి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా ఎవరైనా రహస్యంగా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.

# యూరియాకు ఎలాంటి కొరత లేదు




మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రస్థాయిలో యూరియా అందుబాటులో ఉందని, యూరియాకు ఎలాంటి కొరతలేదన్నారు. జిల్లాలో ఎంత కావలసిన యూరియాను పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులు ఎక్కువగా జమ కాకుండా అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి యూరియా విక్రయాలను జరపాలని మంత్రి అధికారులకు సూచించారు. యూరియాను సులభంగా పొందేందుకు వీలుగా యూరియా బుకింగ్ యాప్ ను తీసుకురావడం జరిగిందని, యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి అధికారులు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం... అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...జిల్లాలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా అన్ని ఏర్పాటు చేయాలన్నారు.రైతుల అందుబాటు కోసం యూరియా విక్రయ కేంద్రాలు ఉదయం 6 గంటలకు తెరిచి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సౌకర్యం కోసం విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా షామియాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒక్కో విక్రయ కేంద్రంలో అదనంగా కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, వ్యవసాయ అధికారి రాజరత్నం, ఉద్యానవన అధికారి సత్తార్, డిసీఓ నాగార్జున, వ్యవసాయ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : డీఆర్ఓ హరిప్రియ

★ ప్రజావాణిలో 115 ఫిర్యాదులు స్వీకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్వో జేఎల్బీ హరిప్రియ సోమవారం స్వీకరించారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 115 ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ,.. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా సీఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను డీఆర్ఓ హరిప్రియ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా పాలన సాగాలిః విక్రం రెడ్డి

★ నూతన డిప్యూటీ కమిషనర్‌కు బీజేపీ నాయకుల సన్మానం



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః మేడ్చల్ సర్కిల్‌కు నూతనంగా విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ సుదాంష్ ను గుండ్లపోచంపల్లి బీజేపీ డివిజన్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ,... మేడ్చల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా పాలన సాగించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉషిగారి శ్రీనివాస్, బీజేపీ నాయకులు సాకారబోయిన వెంకటేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతలపూడి రామారావు, కార్యదర్శి వెంకటేష్, నాయకులు మల్లేష్, నాగరాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ సమస్యలపై ప్రజావాణిలో పిర్యాదు



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కా ర ్య క్ర వ ం లో పూడూర్?కిష్టాపూర్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై స్థానిక నాయకులు డిప్యూటీ కమిషనర్ సుధాంష్‌కు వినతిపత్రం సోమవారం అందజేశారు. ఇటీవల మేడ్చల్ సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుధాంష్‌ను ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. అనంతరం కిష్టాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నిరుపయోగంగా మారాయని, కొందరు వ్యక్తులు వాటిని అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదే సమయంలో గ్రామంలో అనేక మంది పేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక కిరాయి భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారని, కావున ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరారు.అలాగే కిష్టాపూర్‌లోని సర్వే నంబర్లు 557, 708, 786లలో ఉన్న ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని తక్షణమే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగరాజు, దగ్గు పవన్, మంత్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

★ అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి రూ.60 వేల ఆర్థిక సాయం



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః గుండ్లపోచంపల్లి మునిసిపల్ డివిజన్‌కు చెందిన చాకలి నర్సింహా అనారోగ్యంతో మృతి చెందగా, బాధతో పాటు ఆసుపత్రి ఖర్చులు కుటుంబంపై భారంగా మారాయి. ఈ నేపథ్యంలో స్థానిక నాయకులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయగా, ప్రభుత్వం స్పందించి సీఎం సహాయనిధి నుంచి రూ.60,000 ఆర్థిక సాయం మంజూరు చేసింది. సోమవారం బాధిత కుటుంబానికి ఈ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. సీఎం రిలీఫ్ ఫండ్ పేదల జీవితాల్లో ఆపద్బాంధవుడిగా నిలుస్తూ నిజంగా వరంలా మారిందన్నారు. కష్టకాలంలో ఇలాంటి సహాయాలు కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, సేవాదళ్ మాజీ చైర్మన్ కిషన్, మైనారిటీ మాజీ అధ్యక్షులు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 29): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమేశ్ మహిళలకు సోమవారం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

★ సర్పంచ్ నర్సింలు యాదవ్

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని సర్పంచ్ నర్సింలు యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య గౌడ్, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..



★ సర్పంచ్ నర్సింలు యాదవ్

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని సర్పంచ్ నర్సింలు యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య గౌడ్, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కల్పించాలి

★ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వెంకటేష్



చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః గత ప్రభుత్వంలో చౌడాపూర్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహం నుండి శివాలయం వరకు 24 ఫీట్ల సిసి రోడ్డు విస్తరణలో నిరుపేదలు ఇల్లు కోల్పోయి ఇండ్లు లేని నిరుపేదలుగా మిగిలారని వారికి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్లను కల్పించాలని వికారాబాద్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మరియు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యాగారి వెంకటేష్ మండల ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... రోజువారి కూలి మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను రోడ్డు విస్తరణలో రోడ్డుపాలు చేసి ఇండ్లు లేని నిరుపేదలుగా అధికారులు,నాయకులు చేశారని వారికి వెంబడే ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో అధికారులు చొరవ తీసుకొని వారికి ఇండ్లు మంజూరు చేయించి ఇందిరమ్మ ఇండ్లు కల్పించాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పరిమళ,అధికారులు ఇండ్లు కోల్పోయిన ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించిన సర్పంచ్ పటేల్ చెన్నయ్య



చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః గత రెండేళ్ల నుంచి సర్పంచుల పాలన లేక ప్రత్యేక పాలన అధికారులకు బాధ్యతలు అప్పగించిన గ్రామాలలో కనీస సౌకర్యాలైన తాగునీరు,మురుగు కాలువలు తదితర కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోయారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా గెలిస్తే ఆ బాధ్యతలను మా పైవేసుకొని సక్రమంగా నిర్వహిస్తామని సర్పంచులు ఇచ్చిన మాట మేరకు గ్రామాలలో వార్డుల పరంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తున్న చాకల్ పల్లి గ్రామ సర్పంచ్ పటేల్ చెన్నయ్య మరియు వార్డు సభ్యులు గ్రామాలలో మొదట అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పకుండా గ్రామాలలో బాధ్యతాయుతంగా పనులు నెరవేరుస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సర్పంచ్ మల్లేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గూడు లేని ప్రతి పేదవాడికి గూడు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లను అందించడం జరుగుతుందని చెప్పారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) జనవరి 3 నుండి 5వ తేదీ వరకు శంషాబాద్ లో నిర్వహిస్తున్న ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు పురుగుల శివ కోరారు. సోమవారం ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఆయన 44 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిందన్నారు. విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడే ఏబీవీపీ మహాసభలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాయకులు లండం మల్లేష్, చెన్నంశెట్టి మల్లేష్, ఎడవల్లి అంజి, నేనావత్ సుమన్, తరుణ్, సన్నీ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- జైత్వారం సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి
- గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 29): గ్రామ ప్రజలు అపారమైన నమ్మకంతో గొప్ప విజయాన్ని అందించారని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కందుకూరు మండలం జైత్వారం గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేరంగుల నవీన్,వార్డు సభ్యులు గ్రామ ప్రత్యేక అధికారి గోపిసింగ్ చేత ప్రమాణ స్వీకారం చేశారు. సందర్భంగా సర్పంచ్ సర్పంచ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారమయ్యే విధంగా ముందుకెళ్తానని, సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ సమస్యలను నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్‌ఆర్ సహకారంతో అధిక నిధులు తీసువచ్చి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. మండలంలో ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. వార్డు సభ్యులు మల్లేల రేవంత్,సంగెం మమత, విజయలక్ష్మి, కుమ్మరి రాజశేఖర్, శేరిగూడెం లక్ష్మమ్మ, సత్యనారాయణ,నవీన్‌కుమార్, కుమ్మరి మధుకర్, గేదె లలిత,మేరిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం చలో అసెంబ్లీకి బయలుదేరుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు నాగరాజు గౌడ్, జగన్ రెడ్డి మాట్లాడుతూ.. తాము గ్రామ సర్పంచ్‌లుగా ఉన్నపుడు గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ క్రమంలోనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో దాదాపు రూ. 3 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. న్యాయబద్దంగా తమకు రావాల్సిన బిల్లులు, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వాములకు అల్పాహారం అందించిన ఆసీఫ్ జానీ



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 29): కందుకూరు మండలం కొత్తూర్‌లో మతసామరస్యం వెల్లివిరిసింది. కొత్తూరు అయ్యప్ప సేవా సమితి సన్నిదానంలో సీని నిర్మాత, రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఎండి ఆసీఫ్ జానీ అయ్యప్ప స్వాములకు అల్పహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మతాలు వేరైనా మనుషలంతా ఒక్కటే అనే భావనతో స్వాములకు అల్పహారం అందించినట్లు తెలిపారు. ప్రతి ఏటా అయ్యప్పమాలా దారణ స్వాములు సేవా నిర్వహిస్తానని ఆసీఫ్ పేర్కొన్నారు. ఆయనను స్వాములు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఏ. కుమార్, పెంటయ్య చారీ,ప్రభాకర్ గౌడ్, చెన్నకేశ్వర్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ చారీ,బాబుగౌడ్, డి.కుమార్ చారీ, సత్యనారాయణ గౌడ్,ఏ.జంగయ్య ముదిరాజ్, స్వాములు పాల్గొన్నారు.

## ఎఱ్ఱగట్టులో నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముస్తబౌతున్న ఆలయం..

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్:29): మండల పరిధిలోని లాల్ పహాడ్ ( ఏర్ర గట్టు) లోని శ్రీ లక్ష్మి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళ వారం నాడు వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు జరుగు తాయని ఆలయ చైర్మన్ మచ్చ సుధాకర్ రావు, ఆకారపు నాగరాజు, గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు ఓ ప్రకటనలోతెలిపారు. మంగళ వారం నాడు ఉదయం 5 గంటలకు స్వామి వారి అభిషేకం,6 గంటలకు ఉత్తర ద్వారం గుండా దర్శనం 11 :30. గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందని మచ్చ సుధాకర్ రావు ఆకారపు నాగరాజు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలు, బోజన కార్యక్రమము జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఇట్టి బృహోత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## తుర్కయంజాల్‌ను సర్కిల్, ఎల్బీనగర్‌ను జోనల్‌గా ప్రకటించాలని జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి పత్రం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 29 ) : తుర్కయంజాల్ లో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు నాయకులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కన్నన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లు,జోన్ ఏర్పాటు పై అవకతవకలు జరిగాయని తెలిపారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య ,కన్నన్ తో మాట్లాడుతూ లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్ ను నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలన్నారు. లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్ ను గాలికొదిలేసి అతి తక్కువ మొత్తంలో సుమారు 17 వేల ఓట్లు ఉన్న ఆదిబట్ల ను సర్కిల్ గా ప్రకటించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపాలిటీ తుర్కయంజాల్ మున్సిపాలిటిని ఎక్కడ కూడా ఉనికి, పేరు లేకుండా చేయడం చాలా సోచనియమన్నారు. తుర్కయంజాల్ ప్రజల్లో వ్యతిరేకతతో పాటు వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని,దీని దృష్టిలో ఉంచుకొని తుర్కయంజాల్ లో నాలుగు జోన్లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఎల్బీ నగర్ ను ప్రకటించాలని అన్నారు. తుర్కయంజాల్ కు అతి దగ్గరలో ఉన్న ఎల్బీ నగర్ ను కాదని 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ ను జోన్ గా ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. వెంటనే తుర్కయంజాల్ ను సర్కిల్ గా ఏర్పాటు చేసి ఎల్బీనగర్ జోన్ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదు శ్రీకాంత్ రెడ్డి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ పేరు తొలగించడం దుర్మార్గపు చర్య

- ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అద్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి
- మంచాలలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అద్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను తుంగలో తొక్కి గాడ్సే వాదాన్ని బలపరుస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ చట్టాన్ని మార్చే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షుడు రావుల శ్రీనివాస్, నాయకులు ఏర్పుల వినయ్, పందుగుల లింగం గౌడ్, జంగయ్య, హరికిషన్ రెడ్డి, నీళ్ల కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రావుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పిగ్లీపూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణి



అబ్దుల్లాపూర్ మెట్,మేజర్ న్యూస్ (డిసెంబరు 29) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం పిగ్లిపూర్ గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ దుర్గం నరసింహ యాదవ్ ముఖ్య అతిదిగా హాజరై మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు పెద్ద పీటవేస్తున్నారన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మహిళలను కోటిశ్వరాళ్లను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా రాణించినప్పుడే దేశ ప్రగతి సాధ్యం అన్నారు. మహిళా శక్తిని చైతన్యం చేయడం కోసం సీఎం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. గ్రామంలో పొదుపు సంఘాలను మరింత బలోపేతం చేస్తానన్నారు. పావుల వడ్డీ రుణాలు అధిక మొత్తంలో తీసుకు వచ్చేలా కృషి చేస్తానన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేలా గ్రామంలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నీటి సమస్యలను పరిష్కరించండి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడాలోని దుర్గానగర్ కాలనీలో గత వారం రోజులుగా త్రాగు నీరు రావడం లేదని స్థానికులు ఆవేదన చెందుతూ సంబంధిత జలమండలి అధికారులను నాయకులు సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, సంతోష్, రాజ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పద్మారావు, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, సముద్రాల రమేష్ తదితరులు కలిసి సమస్యను పరిష్కరించాలని కొరారు.

# శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : నూతన ఛైర్మన్ మెట్టు బాల్‌రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో ఉన్న శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో మాజీ కౌన్సిలర్, టౌన్‌షిప్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మెట్టు బాల్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం మెట్టు బాల్‌రెడ్డి మాట్లాడుతూ...శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రాంతానికే ఆదర్శ ఆలయంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. తనపై నమ్మకంతో ఛైర్మన్‌గా ఎన్నుకున్న సంస్కృతి టౌన్‌షిప్ వాసులకు, ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. టౌన్‌షిప్ వాసుల అభిప్రాయాలు, సూచనలను గౌరవిస్తూ కమిటీ సభ్యులందరం ఐక్యతతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఆలయంలో మౌలిక వసతుల అభివృద్ధి, భక్తులకు



మెరుగైన సౌకర్యాలు, నిత్య పూజలు, ప్రత్యేక ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తామని పేర్కొన్నారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ప్రాంత ప్రజలకు గర్వకారణంగా నిలిపేలా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని మెట్టు బాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సంస్కృతి టౌన్‌షిప్ కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు ప్రైవేట్ వైద్యులు సహకరించాలి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణకుమారి

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి వికారాబాద్ మరియు తాండూర్ ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఆరోగ్య పరిరక్షణకు ప్రైవేట్ వైద్యులు కూడా సహకరించాలని, ప్రతి ఆసుపత్రిలో వైద్యుల వివరాలు, అందించే సేవలు, అందించిన సేవలకు వసూలు చేసే ఛార్జీల వివరాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ సాధు సత్యానంద్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రదీప్ గౌడ్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఎం జయ ప్రసాద్ మరియు డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐఎంఎ కార్య వర్గ సభ్యులు డి ఎం హెచ్ ఓని శాలువా మరియు బొకేతో సన్మానించారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లా పరిధిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మరియు జూనియర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది వివరాలు మరియు బడ్జెట్ కు సంబంధించిన వివరాలు ఇప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.



అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా పరిధిలోని ఎంఎల్ఎల్‌హెచ్‌పి లతో సమీక్షా సమావేశం ఐ డి ఓ సి మీటింగ్ హాల్ నందు నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో అందించే సేవలు ఏ రోజు కా రోజు ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని రకాల సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# నేటి నుండి వైకుంఠ ద్వార దర్శనం

## ▶▶ ముస్తాబైన దస్తగిరి వెంకటేశ్వర దేవాలయం

## ▶▶ భక్తులకు రద్దీలేకుండా ఏర్పాట్లు




తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): పురాణాలలో వైకుంఠ ఏకాదశికి ఎంతో విశిష్టత గాంచి ఉంది. శ్రీ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో కలిసి భక్తులకు దర్శన మిస్తారని పురాణాలు చెబు తున్నాయి. ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శం చుకుంటే చేసిన పాపాలు తొలగి పోతాయని పండితులు తెలుపుతుంటారు. అంతటి విశిష్టత కలిగిన వైకుంఠ ఏకాదశి కోసం నేడు తాండూరు మండలం అంతారం అనుబంధ గ్రామం దస్తగిరి(చంద్రగిరి)పేట్‌లో వెలసిన శ్రీదేవి, భూదేవి, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరందేవాలయంలో భక్తులకు ఉత్తరద్వారా దర్శన భాగ్యం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 4-30లకు స్వామి వారి కి మేలుకొలుపు 5 గంటల నుంచి ఉత్తర ద్వారా దర్శనంకు ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు 31న ముక్కోటి ద్వాదశి కూడా నిర్వహిస్తున్నారు. అదేరోజు ఉదయం 4-30గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ప్రత్యేక పూజా, తీర్థ ప్రసాద వితరణలు చేయడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, అర్చకులు, కమిటీ సభ్యులు తెలిపారు.

## మెడిసిటీలో సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రారంభం

### ★ ఘనాపూర్‌లో అన్ని సదుపాయాలతో సరికొత్త బ్లాక్ ప్రారంభం



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 29):మేడ్చల్ పరిసర ప్రాంతాలకు గత రెండు దశాబ్దాలుగా వైద్య సేవలు అందిస్తున్న మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనుబంధ మెడిసిటీ హాస్పిటల్స్ లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు హాస్పిటల్ ఆవరణలో అన్ని ఆధునిక సదుపాయాలతో నిర్మించిన సరికొత్త సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. జనవరి నెల నుంచి ఈ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.ఎస్.వి. ప్రసాద్, వ్యవస్థాపకులు ? లోటస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, అలాగే జి. శ్రీనివాస రాజు హాజరయ్యారు. వారు సంప్రదాయ పద్ధతిలో పూజాదికాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ కె. శివరామ కృష్ణ మాట్లాడుతూ? గతంలో పూర్తి స్థాయి సూపర్ స్పెషాలిటీ సేవలు లేకపోవడంతో రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఆ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ నూతన బ్లాక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, వ్యాస్కులర్ సర్జరీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని, త్వరలో మరిన్ని విభాగాలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జనిష్ మర్చంట్, మెడిసిటీ హాస్పిటల్స్ ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, మెడికల్ డైరెక్టర్ డా. గీతతో పాటు పలువురు వైద్య విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.సూపర్ స్పెషాలిటీ సేవల ప్రారంభంతో మేడ్చల్‌తో పాటు పరిసర జిల్లాల ప్రజలకు అత్యాధునిక వైద్య చికిత్సలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# యూరియా కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): జిల్లాలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఇప్పటికి వరకు 4026 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. డీలర్ల వద్ద 1432 మెట్రిక్ టన్నులు, సహకార సంఘాల వద్ద 342 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ గోదాములలో 2252 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. జనవరి మాసానికి గాను 1922 మెట్రి టన్నుల యూరియా అవసరముందని, దానికి అన్ని విధాలుగా సమర్పించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు రైతులకు యూరియా అందుబాటు కోసం యూరియా విక్రయ కేంద్రాలు ఉదయం 6 గంటలకు తెరిచి ఉంచాలని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యం కోసం విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా షామియాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒక్కో విక్రయ కేంద్రంలో అదనంగా మూడు కౌంటర్ల వరకు ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాసు పుస్తకాల ఆధారంగా ఈ పాస్ మిషన్ ద్వారా యూరియాను రైతులకు అందజేసే విధంగా అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

# ప్రజావాణికి 75 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుధీర్, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి ( రెవెన్యూ )డి ఆర్ ఓ మంగి లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా లో అరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు జిల్లా ఆరోగ్య వైద్య శాఖా అధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బి సి, ఎస్సి, అన్ని ప్రభుత్వ హాస్టల్స్ మరియు కే జి బి వి ల లో ఉండేవిద్యార్థులు ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారికి సరి అయిన చికిత్స , కళ్ళ అద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందని , ఫిబ్రవరి 15 వరకు ఈ పరీక్షలు నిర్వహిం చబడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఓగిపూర్‌లో అయ్యప్ప పడిపూజ అయ్యప్ప స్వాములకు అన్నదానం



### ★ బసంతప్ప పటేల్ ఏర్పాటు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): తాండూరు మండల పరిధిలోని ఓగిపూర్ గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులకు సోమవారం అన్నదాన కార్యక్రమం తో పాటు అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ బసంతప్ప పటేల్ నిర్వహించారు చుట్టుపక్క గ్రామాల అయ్యప్ప భక్తులు పాల్గొని ఆ కుటుంబానికి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్,రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి మల్లప్ప స్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# పీర్జా పూర్‌లో భూతగదాలో అన్నను చంపిన కసాయి తమ్ముడు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్ 29): మండల పరిధిలోని పిర్జా పూర్‌లో సోమవారం నాడు భూ తగాదాల వల్ల అన్నను కొట్టి చంపా డు అని స్థానిక ఎస్ ఐ. విజయ్ తెలిపారు. ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భూ తగాదాల వల్ల ఇద్దరు అన్న తమ్ముళ్ళ మధ్య గొడవలు జరుగగా తమ్ముడు రాములు బాగా కొట్టి, గట్టిగా పిడిగుద్దుల తో అన్న వెంకటయ్య ను కొట్ట గా అన్న వెంకటయ్య అక్కడికక్కడే మరణించాడు అని ఎస్ ఐ విజయ్ తెలిపారు. మృతుని బార్య నర్సమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## మంత్రి పదవిపై శ్రద్ధతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని గాలికొదిలేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**- లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్ లో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి - తుర్కయంజాల్ మున్సిపాలిటిని నాలుగు డివిజన్లు చేయాలి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 29 ) :
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవిపై ఉన్న శ్రద్ధ, నియోజకవర్గం అభివృద్ధిపై లేదని తుర్కయంజాల్ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.సోమవారం తుర్కయంజాల్ పరిధిలోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో బీఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయం లేకుండా జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనం, జోన్లు, డివిజన్ల ఏర్పాటుపై ఏకాదాటి నిర్ణయంతో ఉన్న కానీ స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి నోరుమెదకపోవడం దారుణమని అన్నారు.రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపాలిటీగా, లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్‌ను కాదని, కేవలం 15వేల ఓట్లు ఉన్న ఆదిభట్లను సర్కిల్‌గా చేయడంలో రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు.కేవలం 7కి.మీ దూరంలో ఉన్న ఎల్బీనగర్ జోన్ కాదని, 40 కి.మీ. దూరంలో ఉన్న శంషాబాద్‌లో తుర్కయంజాల్ మున్సిపాలిటిని కలపడం అవివేకమన్నారు.ఏదైనా సమస్యపై సాధారణ, మధ్య తరగతి ప్రజలు శంషాబాద్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నామినేటెడ్ పదవులకు ఆశపడి తుర్కయంజాల్ కాంగ్రెస్ నేతలు బర్నింగ్ సమస్యపై మాట్లాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో కలిపినా, ఒక్క జోనల్ ఆఫీసు కూడా తీసుకురాలేకపోవడం ఎమ్మెల్యే రంగారెడ్డి చేతగానితనమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే రంగారెడ్డి 60వేల ఓట్లతో తొర్రూరు వార్డును ఏర్పాటు చేయించుకున్నారన్నారు. మంత్రి పదవి కోసం ఆశపడి, నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గాలికొదిలేశారన్నారు.తుర్కయంజాల్‌లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఆదిభట్ల సర్కిల్‌ను ఎత్తివేసి,లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్‌లో సర్కిల్ ఆఫీసు ఏర్పాటు చేసేలా పోరాడాలని సూచించారు.లేదంటే తుర్కయంజాల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో తీవ్ర స్థాయిలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, బొక్క గౌతమ్‌రెడ్డి, చెరుకు రఘునాథ్ గౌడ్,కాకుమాను చిన్నయ్య, మోహన్ గుప్తా,గుత్తా మహేందర్ రెడ్డి, కొంద్రు మల్లేశ్,బింధు రంగారెడ్డి, మర్రి సంపతీశ్వర్ రెడ్డి ,మేతరి అశోక్, చెవుల నరేందర్, బుడ్డ బాబు, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, రాయబండి శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం ఆనందం సాధ్యం : మాజీ ఎంపీపీ అనిత విజయ్




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) క్రీడలతో ఆరోగ్యం ఆనందం సాధ్యమని మాజీ ఎంపీపీ అనిత విజయ్ చెప్పారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 22 నుండి నిర్వహించిన ఎంపిఎల్ 5 క్రికెట్ టోర్నమెంటు లో విజేతలకు సోమవారం ఆమె బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా టోర్నీలో ప్రథమ విజేతగా నిలిచిన అంబర్ సింగ్ వారియర్స్ కు 30 వేల రూపాయలు, ద్వితీయ విజేత గా నిలిచిన చత్రపతి శివాజీ టీంకు 20,000 రూపాయలను ఆమె అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటమి సహజమని నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని చెప్పారు. గ్రామీణ క్రీడా టోర్నమెంటు లను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి గుర్తింపు పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్ నాయక్, మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, వార్డు సభ్యులు మల్లేష్, హనుమంతు, భాస్కర్, మణిపాల్, సీతారాం, కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని సన్మానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. ఫుడ్ కమిషన్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఆహార భద్రత చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పిడిఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి పారదర్శకత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం కమిషన్ నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## మోకిలా తండా గ్రామపంచాయతీ వెనక భాగంలో ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే నిర్వహించాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)మోకిలా తండా గ్రామపంచాయతీ వెనుక భాగంలో ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే నిర్వహించాలని మోకిలా తండా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈనెల 24 న మోకిలా తండాలో జరిగిన భూమి వివాదంలో భాగంగా, తాండ గ్రామపంచాయతీ వెనుక భాగంలో గల స్థలాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని తాండ గ్రామస్తులు డిమాండ్ చేశారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో వెంటనే అక్కడికి చేరుకున్న మోకిలా పోలీసులు, తాండ వాసులను ధర్నా విరమంచాల్సిందిగా కోరగా, ఎంతకు వినకపోవడంతో మోకిలా సిఐ వీరబాబు, శంకర్పల్లి ఎమ్మార్వో సురేందర్ కు ఫోన్ చేసి గ్రామస్తులతో మాట్లాడించారు. నోటీసులు ఇచ్చి వారంలోగా సర్వే నిర్వహిస్తామని ఎమ్మార్వో చెప్పగా, తాండ గ్రామస్తులు ఆందోళన విరమించారు.

## గెలిచినా.. ఓడినా ప్రజల కోసమే పని చేస్తా

**సొంత నిధులతో నర్సప్పగూడ 2వ వార్డులో బోర్ వేయించిన మాజీ వార్డు సభ్యులు కాట్న బాల్ రాజ్**



నందిగామ, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 29): పదవులు , ధనార్జన తనకు ముఖ్యం కాదని, గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నందిగామ మండలం నర్సప్పగూడ మాజీ 6వ వార్డు సభ్యులు, 2వ వార్డు కాంటెస్టెడ్ అభ్యర్థి కాట్న బాల్ రాజ్ అన్నారు. గ్రామంలోని 2వ వార్డులో ప్రజల నీటి ఇబ్బందులు గుర్తించి తన సొంత నిధులతో నూతనంగా బోర్ డ్రిల్ చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నర్సప్పగూడ గ్రామంలో సోమవారం మాజీ ఉపసర్పంచ్, నాయకులు, కాలనీప్రజలతో కలిసి బోర్ డ్రిల్లింగ్ పనులను కాట్న బాల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసినవాడిగా మానవతాధృక్పథంతో 2వ వార్డులో బోర్ డ్రిల్లింగ్ కు ముందుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సప్పగూడ ఉపసర్పంచ్ అప్పల సిద్ధయ్య , మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్, కాట్న శేఖర్ , గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి ఎస్సై వెంకటేష్




ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలు ప్రజలలో చిరస్థాయిగా నిలుస్తాయని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి సైబరాబాద్ కమిషనర్ రేట్ లోని స్పెషల్ బ్రాంచ్ కు బదిలీపై వెళ్తున్న శోభన్ బాబును సోమవారం పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా ఆమనగల్లులో నిబద్ధత తో విధులు శోభన్ బాబు నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంకిత భావంతో విధులు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాబార్డ్ సహకారంతో విజయడైరీలకు మైక్రో ఏటిఎమ్‌ల పంపిణీ




మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 29): నాబార్డ్ సహకారంతో విజయడైరీకి పాలు సరఫరా చేసే పాడిరైతులు, రైతుల ప్రయోజనార్థం కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా మైక్రో ఏటిఎమ్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి తెలిపారు. ఈ మేరకు బేగంపేట మేరీగోల్డ్ హోటల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, విజయడైరీ సిజిఎమ్ మధుసూధన్ రావు, విజయడైరీ రంగారెడ్డి జిల్లా డిప్యూటి డైరెక్టర్ మోహన మురళి, ముల్కనూరు డైరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ల సమక్షంలో మాడ్గుల బిఎమ్ సికి మొదటగా మైక్రో ఏటిఎమ్ అందుకున్నట్లు విజయడైరి చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి తెలిపారు. అదేవిధంగా మాడ్గుల బిఎమ్ సి పరిధిలోని 27 పాలసేకరణ కేంద్రాలకు, 100 లీటర్లకు పైబడి విజయడైరీకి పాలు సరఫరా చేసే పాడీ రైతులందరికి ఈ మైక్రో ఏటిఎమ్ లను తొందరలోనే పంపిణీ చేయనున్నట్లు సమావేశంలో వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజయడైరీతో పాటు ఫిషరీస్, మహిళా సమాఖ్య, వివిధ కోఆపరేటివ్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారని విజయ డైరీ చైర్మన్ వెల్లడించారు.



# నీళ్ల ట్యాంకు ఎక్కిన యువకుడు

## –ఎస్ఐ , సర్పంచ్ సమస్య పరిష్కారం చేయడంతో ట్యాంకు దిగిన యువకుడు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 29)ః గ్రామంలో రహదారి సమస్య పరిష్కారం చేయాలంటు ఓ యువకుడు నీళ్ల ట్యాంకు ఎక్కిన సంఘటన సోమవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ గ్రామానికి చెందిన పింజరి మేహిన్ అనే యువకుడు ఇంటి స్థలం విషయంలో గత కొంత కాలంగా గ్రామస్థులతో గోడవ జరుగుతుంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు మండలంలో సంబందిత అధికారులకు పిర్యాదు చేశాడు. తనకు న్యాయం జరుగడం లేదంటు మనస్థాపంకు చెందిన మేహిన్ సోమవారం సాయంత్రం ఇంటి పక్కన ఉన్న నీళ్ల ట్యాంకు ఎక్కాడు. ఈ విషయాన్ని తెలసుకున్న పెద్దేముల్ ఎస్ఐ శంకర్, గ్రామ సర్పంచ్ దాసరి నర్సిములు, గ్రామ



పంచాయతి కార్యదర్శి లాలప్పతో పాటు గ్రామ పెద్దలు రంగంలోకి దిగి ట్యాంకు పై నుండి మేహిన్ దింపేందుకు ప్రయత్నించారు. నీకు న్యాయం చేస్తామంటు సుమారు రెండు గంటలకు పైగా నీళ్ల ట్యాంకు ఎక్కిన మేహిన్‌కు పిలచిన ట్యాంకు దిగలేదు. గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పిన మాట వినలేదు. రహదారి బాటను నా ముందు బాగుచేస్తే నేను ట్యాంకు దిగుతానని చెప్పడంతో గ్రామ పంచాయతి అధికారులు జేసీబీ సహయంతో రహదారి బాటను బాగుచేయడంతో అప్పుడు మేసిన్ ట్యాంకు పై నుండి కిందికి దిగాడు. ఈ సంఘటన స్థలంకు తాండూరు రూరల్ సీఐ ప్రవీన్‌కుమార్ రెడ్డి కూడ వచ్చారు.

# జర్నలిస్టుల ఐక్యతకు నూతన నాయకత్వం

## ★ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా కోలా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా కొలెపాక వెంకట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్,29)ః తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, టీజేఎఫ్ (హెచ్–143) మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కోలా వెంకటేశ్వర్లు (మేడ్చల్ జిల్లా సాక్షి రిపోర్టర్), ప్రధాన కార్యదర్శిగా కొలెపాక వెంకట్ (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నమస్తే తెలంగాణ ఇన్చార్జి)లను సోమవారం నియమించారు. ఈ మేరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) – టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కోలా వెంకటేశ్వర్లు, కొలెపాక వెంకట్ మాట్లాడుతూ,... తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులను విభజించేలా ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో 252కు సవరణ కోరుతూ జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



అలాగే జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా అమలయ్యేలా ఉద్యమిస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టుల్లో ఐక్యత పెంపొందించేలా బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తూ, యూనియన్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని నూతన జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది

# ఐక్యతే బలం– సంఘ సేవలే లక్ష్యం

## : మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి★ నాగారం రెడ్డి సంఘం 2026 నూతన క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః సంఘ ఐక్యత, సామాజిక అభివృద్ధికి ప్రతీకగా నాగారం రెడ్డి సంఘం 2026 సంవత్సరానికి రూపొందించిన నూతన క్యాలెండర్‌ను నాగారం రెడ్డి భవనంలో రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం రోజు ఆవిష్కరించారు. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి, సలహాదారులు మోకు జగన్ మోహన్ రెడ్డి, కొమురెల్లి సుధాకర్ రెడ్డి, కౌకుట్ల అనంత రెడ్డి, కౌకుట్ల కృష్ణ రెడ్డి, నోముల జంగా రెడ్డి, కొండా జంగా రెడ్డి, మాది రెడ్డి వెంకట్ రెడ్డి, గణపురం వెంకట్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి శోభనిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ...“సంఘ ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది. నాగారం రెడ్డి సంఘం ప్రారంభం నుంచే సేవ, ఐక్యత, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగు తోంది. సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, యువతకు దిశానిర్దేశం చేయడం అభినందనీయం. 2026 నూతన క్యాలెండర్ సంఘ కార్యకలాపాలకు మార్గదర్శకంగా నిలిచి, రెడ్డి సోదరుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తుంది” అని పేర్కొన్నారు. సంఘ అధ్యక్షులు కొడిమ్యాల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కనకాల రామచంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాంచారి కృష్ణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి గూడూరు జైపాల్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు బొల్లము సురేందర్ రెడ్డి, కార్య నిర్వహణ సభ్యులు మాది రెడ్డి జంగా రెడ్డి, చినుకుల వెంకట్ రెడ్డి, పన్నాల విజయ రెడ్డి, గోసుకొండ ఆశిష్ రెడ్డి, కందాడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని సందీప్ రెడ్డి, నాగారం రెడ్డి సోదరులు, సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో సంఘం ఆదర్శంగా నిలవాలని నేతలు ఆకాంక్షించారు.



వికారాబాద్ జిల్లా లో ఇంచార్జి అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) గా రాజేశ్వరి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని కలిసి పూల మొక్క అందజేసి ధన్యవాదములు తెలిపారు.

## ఏఎంసి డైరెక్టర్ భరత్ రెడ్డిని సన్మానించిన డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డిని డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ ఓ కార్యక్రమంలో శాలువాతో సన్మానించి అభినందించారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్క యువకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన భరత్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.

## పోచారం డివిజన్ కార్యాలయం సందర్శించిన డిసి వాణి

★ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ అధికారులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః డివిజన్ అధికరులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ కార్యాలయం సందర్శించిన సందర్భంగా రెవిన్యూ అధికారులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్‌కు చెందిన రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జినుగుర్తిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

▶▶ లక్ష రూపాయలతో గ్రామంలో నీటి సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పైపులైను ఏర్పాటు నల్ల కలెక్షన్ ▶▶ సంక్రాంతి పురస్కరించుకొని గ్రామంలో వీధిలైట్లు పారిశుధ్య పనులు చేపడతాం ▶▶ గ్రామ సర్పంచ్ మడపతి శరన్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః తాండూరు మండలం జినుగుర్తి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మడ పతి చరణ్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి దశలవారీగా పూర్తి చేస్తానని పేర్కొన్నారు. సోమవారం గ్రామంలోని ఒకటో వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామవాడు సభ్యులు ప్రజలు తెలపడంతో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేసి నీటి సమస్య తీర్చినట్లు పేర్కొన్నారు అంతేకాకుండా గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలైన సంక్రాంతి పురస్కరించుకొని వీధి దీపాలు మురుగు కాల్వల పరిశుభ్రత పనులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏ వాడలో ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి నాకు తెలియపరచాలని ప్రజలను కోరారు గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా నుండి సాయక సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు వాడు సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ హోంమంత్రి దేవేందర్ గౌడ్‌కు ఘట్‌కేసర్‌లో ఘన స్వాగతం పలికిన వేముల సంజీవ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ కు ఘట్‌కేసర్ లో ఘన స్వాగతం లభించింది. సోమవారం తన కుటుంబ సభ్యులతో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవదర్శనానికి వెళ్తున్న దేవేందర్ గౌడ్ కు ఉమ్మడి ఘట్‌కేసర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులతో పాటు వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్– వరంగల్ జాతీయ రహదారి వందన హోటల్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులతో కాసేపు ముచ్చటించి బయలుదేరారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, స్థానిక బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, నాయకులు రూప్ సింగ్ నాయక్, పద్మా రెడ్డి, కాలేరు రామోజీ, లక్ష్మారెడ్డి, సిరాజ్, టి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

## ▶▶ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 29)ః జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,... జిల్లాలో ఈ రోజు వరకు 773 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి యూరియా సేల్ కౌంటర్ వద్ద షామియానాలు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఉదయం 6.00 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు సాగుకు పూర్తిగా సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. యూరియా పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు యూరియా విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు యూరియా సరఫరాలో ఎలాంటి సమస్యలు ఎదురైతే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ మను చౌదరి కోరారు.



# రబీకి యూరియా కొరత లేదు

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయొద్దు : మంత్రి తుమ్మల







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః రబీ సీజన్‌కు రాష్ట్ర రైతులకు అవసరమైనంత యూరియా నిల్వలు ప్రభుత్వ వద్ద పూర్తిగా అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. యూరియా సరఫరా, ఫెర్టిలైజర్ (యూరియా) యాప్ అమలుపై జిల్లా కలెక్టర్లతో మంత్రి, చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఈ రబీ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు రావాల్సిన 5.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 5.70 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నాయని తెలిపారు. గత ఏడాది ఇదే కాలంలో 2.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఈ సీజన్‌లో రోజుకు సగటున 8,692 మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 3.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు కొనుగోలు చేశారని చెప్పారు. ఇది గత సీజన్‌తో పోలిస్తే 92 వేల మెట్రిక్ టన్నులు అధికం అని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. వ్యవసాయశాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ (యూరియా) యాప్‌ను ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, జనగామ, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో డిసెంబర్ 20 నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదు జిల్లాల్లో ఇప్పటివరకు 82,059 మంది రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసి 2,01,789 యూరియా బస్తాలు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. యాప్ ప్రారంభించిన కేవలం 9 రోజుల్లోనే రోజుకు 22 వేలకుపైగా బస్తాల పంపిణీ జరిగిందన్నారు. యాప్ అమలుపై కలెక్టర్ల అభిప్రాయాలను మంత్రి తెలుసుకున్నారు. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరిస్తున్నామని, రైతులు యాప్‌పై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది రైతుల సౌకర్యార్థమే తీసుకువచ్చిన యాప్ అని, దీని ద్వారా యూరియా అమ్మకాలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. యాప్ అమలులో ఉన్న జిల్లాలైనా, లేనివైనా ? ఎక్కడా యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారీగా యూరియా స్టాక్, డిమాండ్, పంపిణీపై కలెక్టర్లు నిశితంగా పర్యవేక్షించాలని, అవసరమైతే అదనపు సేల్స్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసి, ఎలాంటి అలసత్వం లేకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. రైతుల సౌకర్యార్థం వ్యవసాయ కమిషనరేట్‌లో టోల్‌ఫ్రీ నంబర్ 1800 599 5779 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, కోఆపరేటివ్ అడిషనల్ రిజిస్ట్రార్ చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నుంచి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీధర్ సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళాభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ★సుద్ధపల్లిలో మహిళా గ్రూపుల సభ్యురాండ్లకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ గజ్జె స్వాతిసత్యంగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుధయానికి పెద్దపీట వేస్తున్నదని మాడ్గుల మండలం సుద్ధపల్లి సర్పంచ్ గజ్జె స్వాతిసత్యంగౌడ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మలు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల మేరకు గృహజ్యోతి, మహాలక్ష్మి పధకాలను సమర్ధవంతంగా అమలుచేస్తున్న ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సుద్ధపల్లి గ్రామపంచాయతిలో సోమవారం మహిళా గ్రూపుల సభ్యురాండ్లకు ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గజ్జె స్వాతిసత్యంగౌడ్, మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మలు ముఖ్య అతిధులుగా హాజరై పంచాయతి పాలకవర్గసభ్యులు, స్థానిక నాయకులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వాతిసత్యంగౌడ్, గ్యార నర్సింహ్మలు మాట్లాడుతూ లోకల్‌బాడీ ఎన్నికల కారణంగా నిలిచిపోయిన ఇందిరమ్మ చీరల పంపిణీని ఈరోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, ఐకెపి సిసి రమాదేవి, 6వ వార్డుసభ్యులు ఏర్పుల రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు వైకుంఠ ఏకాదశి

## ▶▶ తిరుపతిలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరుని దర్శించుకునేందుకు వెళ్లిన ఎమ్మెల్యే కాలె యాదయ్య ▶▶ స్వామి వారి సేవ చేసేందుకు వెళ్లిన చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజరెడ్డి బృందం



రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్29) : ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తిరుపతి శ్రీలక్షీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వెళ్లారు. అలాగే చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలాజారెడ్డి బృందం తిరుపతి దేవస్థానంలో సేవ చేసేందుకు వెళ్లారు. ఏడు రోజుల పాటు సేవ కార్యక్రమంలో మునిగి తేలనున్నారు. తిరుపతిలో ఉన్న ఎమ్మెల్యే కాలె యాదయ్యను సేవా సభ్యులకు కలిశారు.

# కమిషనర్‌ని కలిసిన పలువురు నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః జిహెచ్ఎంసి నార్సింగ్ సర్కిల్ 45 కమిషనర్‌గా నూతనంగా పదవి భాద్యతలు చెపట్టిన కృష్ణమోహన్‌రెడ్డిని మణికొండ మున్సిపల్ నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలకు అనుమతినివ్వాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః నవజ్యోతి యువజన సంఘం ఆద్వర్యంలో 26వ తేదీన జరిగే క్రికెట్ పోటీలకు ప్రతి సంవత్సరం ఇచ్చినట్లుగానే అనుమతిని ఇవ్వాలని కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. సాయిరెడ్డి, మాజీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ కార్యదర్శి కే.మధు సూధన్‌రెడిడ, మాజీ చైర్మన్ రాజేందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ కిరణ్‌కుమార్, మరియు ప్రవీణ్‌కుమర్, సునీల్‌రెడ్డి, ఏ.అరవింద్, తిరుమలేష్, ఆరవింద్, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మరో కుట్ర కు పోనుకుంది



▸▸ నీళ్ల నిధులు నియామకాలు ▸▸ అసెంబ్లీలో నది జలాల దోపిడీపై నిలదీస్తాం ▸▸ టీఆర్ఎస్ సర్పంచ్

బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): బషీరాబాద్ మండలం బిఆర్ఎస్ సర్పంచులు మాజీ సర్పంచులు ఉద్యమకారుల అరెస్టులు చేయడంపై మండిపడ్డ సర్పంచులుఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తిగా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లే నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున సర్పంచులకు అరెస్టు చేయడం దౌర్భాగ్యం మన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది మంది పడ్డారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గమైన పాలను ఎండబెట్టడానికి అసెంబ్లీకి వెళ్తున్న నేపథ్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ టిఆర్ఎస్ సర్పంచులను నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు ఎందుకింత భయం కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుంది . కెసిఆర్ అసెంబ్లీకి రాకపోతే అనేక విమర్శలతో బిఆర్ఎస్ పార్టీ పై మాజీ సీఎం కేసీఆర్ గారి పై కొట్ర చేసి అనరాని మాటలు అని తీరా కేసీఆర్ గారు అసెంబ్లీకి వెళ్లడానికి సిద్ధమైతే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డంపెట్టి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాజీ సర్పంచ్లకు అరెస్టు చేయడం తగదు. ఎంతమంది నీ నిర్బంధిస్తారు ఎక్కడ పెడతారు ఎంతమంది నీ నిర్బంధం చేసిన కెసిఆర్ అసెంబ్లీకి వెళ్లడం ఖాయం ఎంత అడ్డుకోవాలని చూసినా మరోచోట ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడడం ఖాయం కాంగ్రెస్ పార్టీకి భయం మొదలైంది నీ పతనం ఈ అరెస్టులతో మొదలైంది అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సర్పంచులు సా బేర్ , ముకుంద్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలి

▸▸ బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్
▸▸ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత







మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్ 29): బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో సమితి నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ, గత నెలలో బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపుతో బీసీ ఉద్యమ తీవ్రతను ప్రభుత్వానికి తెలియజేశామని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి, దాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా అఖిలపక్ష బీసీ నాయకులను ఉద్యమానికి సమాయత్తం చేయాలని సూచించారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తగిన ఒత్తిడి తీసుకువచ్చేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో, ఉత్పత్తి కులాలుగా సమాజానికి సేవలందిస్తున్న బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ –మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు అంబటి బాపిరాజు, స్టేట్ సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు డి.జి. సాయిలు గౌడ్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్. దశరథ్, కదారి ప్రమీల, జిల్లా కార్యదర్శి గాలి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు డి.జి. నరేందర్ ప్రసాద్, డి. జంగయ్య, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు జె. లక్ష్మి, జిల్లా ప్రచార కార్యదర్శి మహాలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమ్మరి మనోహారి, కాశిరాజు నరసమ్మ, ఎడమ వెంకటేష్, అనుపరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

▸▸ పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు ▸▸ నాగారం– పోచారం వీధుల్లో మెగా సానిటేషన్ పరిశీలన చేసిన ఘట్కేసర్ సర్కిల్ డీసీ అల్లూరి వాణి




ఘట్కేసర్,రూరల్/కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి మెగా సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగారం –పోచారం ప్రాంతాల ప్రధాన వీధులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పారిశుధ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తూ, వీధుల శుభ్రత, చెత్త సేకరణ, డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.పరిశీలన అనంతరం శానిటేషన్ అధికారులు, సిబ్బంది మరియు జవాన్లతో మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ వాణి, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య పనులు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. విధులు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రోజువారీ శుభ్రత పనులు నిరంతరం కొనసాగిస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డిసెంబర్ 29వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు నిర్వహించనున్న మెగా సానిటేషన్ కార్యక్రమాన్ని సమన్వయంతో, సమిష్టి కృషితో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డీసీ ఎ. వాణి కోరారు. ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## కుష్టి వ్యాధి గుర్తింపునకు ఇంటింటి సర్వే

★ మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): కుష్టి వ్యాధి గుర్తింపునకు మండలంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... ఎవరికైనా స్పర్శలేని మచ్చలు, గోధుమ రంగు మచ్చలు, రాగి రంగు మచ్చలు ఉంటే వైద్యసిబ్బందికి చూపించగలరు. వీటిని నిర్లక్ష్యం వహిస్తే అది నరాలలోపలికి వెళ్లి నరాల బలహీనంగా మరి పక్షవాతం సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు. కావున మండల ప్రజలు కుష్టువ్యాధి సర్వేకి సహకరించాలి ప్రభుత్వాసుపత్రిలో అన్నిరకాల మందులు ఇవ్వడం జరుగుతుందనీ పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యం...అభివృద్ధిలో అందరు పాల్గొనాలి

పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6,7 వార్డుల్లో నీటి సమస్య తలెత్తకుండా నూతన బోరుబావి100 మీటర్ల పైప్ లైన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ జానకి సుభాష్ పేర్కొన్నారు. పూడూర్ మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. గ్రామంలో వీధి దీపాలు, పురుగు,కాలువలు సిసి రోడ్లు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.6,7 వార్డులో తీవ్రమైన మంచినీటి సమస్య ఉన్నందున నూతన బోర్ ఏర్పాటుతో పాటు పైప్లైన్లు వేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కీర్తి సురేష్,వార్డ్ నెంబర్లు శివ రెడ్డి, మల్లేష్,వెంకటయ్య,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ రెడ్డి,శ్రీనివాస్ సీనియర్ నాయకులు సుభాష్, ఖలీల్,యూసుఫ్,మల్లేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ యూనివర్సిటీ తో స్ఫూర్తి ఆర్గనైజేషన్ అవగాహన ఒప్పందం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 29): అనురాగ్ యూనివర్సిటీ సామాజిక శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థల పరస్పర సహకార సంబంధాలతో ముందుకు సాగుతుందని యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్ కుమార్ అన్నారు. ఘట్ కేసర్ సర్కిల్ పరిధి వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ తో స్ఫూర్తి ఆర్గనైజేషన్ పరస్పర అవగాహన ఒప్పంద పత్రాలను ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, డీన్ డాక్టర్ వి. విజయ్ కుమార్ లు సోమవారం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శా య ఆలోచనతో.. సామాజిక... మార్పు కోసం మనం కార్యక్రమం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలలో అనురాగ్ యూనివర్సిటీ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ . మల్లేష్, ప్రొఫెసర్ డి. నరేందర్ సింగ్, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు పరుశురాం, కె. సాయి సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వార దర్శనంతో తరించండి

★ వైకుంఠ ఏకాదశికి ఘనంగా ఏర్పాట్లు ★ ఆలయ చైర్మన్ ఉమా మహేశ్వరి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):కలియుగ ప్రత్యక్ష దైవాన్ని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని దైవ కృపాకటాక్షాలు పొందాలని ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరి భక్తులకు పిలుపునిచ్చారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దమర్రిలో ఉన్న అతిపురాతన శ్రీ విష్ణు శివాలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ కమిటీ, పాలకవర్గం సోమవారం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఉత్తర ద్వార దర్శనానికి బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులు శ్రీఘ్రంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. భక్తులు తెల్లవారుజామునుంచే స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని గ్రామాలతో పాటు నగర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు దర్శనానికి తరలివస్తారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్, తాగునీటి వసతి, చలువ పందిళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బొల్లారం ప్రాంతానికి చెందిన కట్ట నర్సింగ్ రావు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, ఉద్దెమర్రి విశ్వకర్మ సంఘం సభ్యులు పూజా ద్రవ్యాలు సమర్పించారు. వారికి ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, విష్ణు గౌడ్, నల్ల ప్రభాకర్ రెడ్డి, పట్ట బాల్ నర్సింహా, ప్రసాద్, తునికి వెంకటేష్, శ్రీధర్ చారి, నర్సింలు, శ్రవణ్, దుర్గం ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):మానసిక స్థితి సరిగ్గా లేని వివాహిత అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్ఎంసి పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ కోటి విద్యాలయ స్కూల్ సమీపంలో నివాసముంటున్న వడ్ల ఈశ్వరయ్యకు వడ్ల గీత(30) అనే కుమార్తె ఉంది. ఆమెకు ముచింతల్ కు చెందిన శ్రీనివాస్ తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం తర్వాత అతని కుమార్తె ఒక మొగ బిడ్డకు జన్మనిచ్చింది. అతని అల్లుడు శ్రీనివాస్ వారితో పాటే వారి ఇంట్లోనే నివాసం ఉంటున్నాడు. అయితే గత ఆరున్నర సంవత్సరాలుగా అతని కుమార్తె మానసికంగా స్థిరంగా లేక ఇంట్లోనే ఉంటుంది. దీంతో అతని అల్లుడు శ్రీనివాస్ తన ఇంటికి తిరిగి వెళ్ళిపోయాడు. అప్పుడప్పుడు అతను తన కుమార్తెను,మనవడిని చూడడానికి వారి ఇంటికి వచ్చి వెళ్లేవాడు. వారు తమ కుమార్తెకు మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స అందిసు_న్నారు. ఈనెల 29న ఈశ్వరయ్య ఉదయం సుమారు 6గంటలకు లేచి చూడగా తన కుమార్తె గీత ఇంట్లో ఎక్కడ కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని గీత తండ్రి ఈశ్వరయ్య పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అరెస్టులతో మాజీ సర్పంచుల గొంతు మూయలేరు..

- పెండింగు బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా   - మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్ లపై రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మండిపాటు



కడ్తాల్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 29): తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీ లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన గత సర్పంచులు యేండ్ల కాలంగా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులకొరకు పోరుబాటపట్టాల్సిన దుస్తుతి దాపురించిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తమ బకాయి బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మాజీ సర్పంచ్ లను దోషుల మాధిరిగా పోలీసులతో ముందస్తుగా అక్రమ అరెస్టులు, గృహని ర్బంధాలు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని రెండు సంవత్సరాలుగా అడిగినా ప్రభుత్వానికి మాజీ సర్పంచ్ ల బాదలు పట్టకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు 1000 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచుల కుంటుంబాలు అప్పుల బాదలతో రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ల అసెంబ్లీ ముట్టడి మేరకు ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం దారుణమని అన్నారు.వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందాల పోటీలకు, గ్లోబల్ సమ్మిట్లకు పైసలున్నాయి కానీ గ్రామాలను అభివృద్ధి చేసిన గత సర్పంచుల పెండింగు బిల్లుల విడుదలకు నిధుల లేవా అని ఎల్. ఎన్ రెడ్డి ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో మాజీ సర్పంచ్ ల ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు మా పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్‌లు



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 29): గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సరితను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, సార్లరావులపల్లి సర్పంచ్ విస్లావత్ శ్రీనునాయక్‌లు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నిమ్మ రాజశేఖర్‌రెడ్డి, కందడి నర్సింహ,ఎడ్ల శ్రీలక్ష్మి కృష్ణ, మేటే రమేష్,కవిత జంగాచారీ, బీసీ మండల అధ్యక్షులు సరికొండ జగన్, గ్రామశాఖ అధ్యక్షులు గాదె కుమార్, బూత్ అధ్యక్షులు ఎడ్ల కృష్ణ,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు సరికొండ చిన్న జగన్, శ్రీనివాస్ గౌడ్, గాండ్ల నవీన్, పాముల శ్రీశైలం, ఎండి ఫైవ్ పాల్గొన్నారు.

## ల్యాండ్ పుల్లింగ్‌లో భూములు కోల్పోయిన నిజమైన రైతులకే ప్లాట్లు కేటాయించాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయకపోతే ఆందోళనలు చేపడతాం : మోకిలా, పొన్నగుట్ట తండా రైతులు**







శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) ల్యాండు పుల్లింగ్ లో భూములు కోల్పోయిన నిజమైన రైతులకే ప్లాట్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. తాము భూములు కోల్పోతే, వేరే రైతులకు ఫ్లాట్లో కేటాయిస్తున్నారని మోకిలా తాండ, పొన్నగుట్ట తాండ రైతులు శంకరపల్లి రెవెన్యూ కార్యాలయం ముందు సిపిఐ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోకిలా సర్వేనెంబర్ 96 లో తమకు వారసత్వంగా వస్తున్న 5.02 ఎకరాల భూమికి ల్యాండ్ పుల్లింగ్ లో భాగంగా మొదటి ఫేజ్ లో 750 గజాల స్థలాన్ని తమకు ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బదులు వేరే రైతుకు స్థలాన్ని కేటాయిస్తున్నరని తెలిపారు. బాధితులు దేగావత్ శంకర్, అబ్రియా, కిషన్, రాంసింగ్ మాట్లాడుతూ తమ పేర్లకు బదులు బేబీ నార్య అనే మహిళకు స్థలాన్ని కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు కావాలని తమకు అన్యాయం చేయడం కోసం, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా తమకు న్యాయం జరగలేదని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు. శంకర్పల్లి తాసిల్దార్ సురేందర్ మాట్లాడుతూ ప్రాథమిక విచారణ ప్రకారం తాము రైతులకు స్థలాన్ని కేటాయించామని, పూర్తిగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. తాము వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోమని, రికార్డుల ప్రకారమే స్థలాన్ని కేటాయిస్తామని అన్నారు.

# వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

★ 10 వ వార్డు సభ్యులు ఎర్ర శ్రీనివాస్

★ ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : మండలం లోని నోముల గ్రామ 10వ వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఆ వార్డు సభ్యులు ఎర్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన నోములలో గ్రామంలో సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. నాకు ఓటు వేసి గెలిపించిన 10వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గతంలో వార్డు సభ్యునిగా పనిచేసిన అనుభవం కూడా తనకు ఉందన్నారు. 4వ వార్డు సభ్యునిగా పనిచేసిన కాలంలో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టానని, ఆ సేవా కార్యక్రమాలే నేడు మళ్లీ వరుసగా రెండవ సారి వార్డు సభ్యునిగా గెలిపించాయని అన్నారు. వార్డు అభివృద్ధి కొరకు సొంత నిధులను సైతం ఖర్చు చేయడానికి వెనుకాడనని అన్నారు. వార్డును అభివృద్ధి చేసుకునే క్రమంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# గుర్తుతెలియని వ్యక్తిది హత్యా.. సాధారణ మరణమా..?

- చంద్రాయన్‌పల్లిలో కలకలం రేపుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి వార్త
- ఈనెల 13న రాత్రి చంద్రాయన్‌పల్లికి వంటలపని నిమిత్తం వచ్చిన వ్యక్తి తెల్లారేసరికి మృతిచెంది ఉన్నట్లు సమాచారం
- వంటమనిషి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు
- విచారణ చేస్తున్నాం.. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది : మాడ్గుల సి.ఐ వేణుగోపాల్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి వంటల పని నిమిత్తం ఈనెల 13న రాత్రి వచ్చిన అలియాబాద్ శామీర్‌పేట్ మండలానికి చెందిన శ్యామ్ అనే వ్యక్తి ఆ మరునాడు తెల్లారేసరికి మృతిచెందిన ట్లు ప్రచారం జరుగుతుండడం మండల వ్యాప్తంగా కలకలం రేపుతున్నది. అతని మృతదేహం మేడ్చల్ జిల్లా కీసర ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద అక్కడి పోలీసులు స్వాధీనం చేసుకుకోవడంతో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై స్థానికులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అసలు వంటలు చేసేవారు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు సమీప మండలాల్లో అనేకమంది అందుబాటులో ఉండగా మేడ్చల్ జిల్లా నుండి వంటల మనిషిని రప్పించడం పట్ల స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది. కాగా వంటలు చేసేందుకు తీసుకొచ్చిన వ్యక్తి తెల్లవారుజామున నిద్రనుండి లేవకపోవడంతో వెంటనే మాడ్గుల పోలీసులకు సమాచారం ఇవ్వకుండ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు జరుగుతున్న ప్రచారంపై స్థానికులు రక రకాలుగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా వంటలు చేసేందుకు వచ్చిన వ్యక్తి అదేరోజు రాత్రి నిద్రిస్తుండగా ఏదైనా చీడపురుగు బారినపడ్డాడా లేక ఎవరైనా అతనిపై దాడిచేస్తే మృతిచెందాడా లేక చలితీవ్రతకు తట్టుకోలేక చనిపోయివుంటాడా అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది. ఈ ఘటనపై మాడ్గుల పోలీసులు చంద్రాయన్‌పల్లి గ్రామంలో విచారణ చేపట్టినప్పటికి వివరాలు వెల్లడించలేదు. ఇదిలా వుండగా సోమవారం మాడ్గుల సి.ఐ వేణుగోపాల్‌ను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా చంద్రాయన్‌పల్లి గ్రామంలో వంటల పని నిమిత్తం వచ్చిన వ్యక్తి మృతిపై విచారణ చేస్తున్నాం. అతని మృతదేహం కీసర ఓఆర్ఆర్ వద్ద లభించడంతో అక్కడి పోలీసులతో కూడ మాట్లాడడం జరిగిందని విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

# మూగ జీవాలకు (గొర్రెలు, మేకలకు) నట్టల నవారణ మందులు తాగించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 29): మూగజీవాలకు (గొర్రెలు, మేకలు) తప్పని సరిగా నట్టల నివారణ మందులు తాగించాలని సర్పంచ్ ఆలూరి నరేష్ తెలిపారు. సోమవారం కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్, నేదునూరు, సరస్వతిగూడ, కటికపల్లిలో ప్రభుత్వం పశుసంవర్ధశాఖ ద్వారా నట్టల నివారణ మందులు అందించారు.ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ దీప్తి, సంధ్యారాణిలు మాట్లాడుతూ...నట్టలు జీవాలను బలహీన పరుస్తాయని, సరైన పెరుగుల ఉండదని అన్నారు.నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,జావాలు ఆరోగ్యంగా ఉండి మంచి దిగుబడి నిస్తాయని సూచించారు.గొర్రెల, మేకల కాపరులు సద్వినియోని చేసుకోవాలని సూచించారు.పలు గ్రామాలలో 3548 గోర్రెలు, 2017 మేకలకు నట్ట వివారణ మందులు తాగించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు స్వాతిరామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి శ్రీకాంత్, గిరిజ విష్ణువర్ధన్‌రెడ్డి ఉససర్పంచ్‌లు పంతం మల్లేష్ యాదవ్,నల్లి శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముక్కోటి వైకుంఠ ఏకాదశి





## ఏడు ద్వారాల గుండా స్వామి దర్శనం

## భూలోక వైకుంఠంగా చీర్యాల క్షేత్రం





కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః సంవత్సరంలో ఒక్కరోజే భక్తులకు లభించే అపూర్వమైన మోక్ష ద్వార దర్శన పర్వదినం ముక్కోటి వైకుంఠ ఏకాదశి నేడు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడుతోంది. నేడు మాత్రమే స్వామివారిని సప్త ద్వారాల (వైకుంఠ ద్వారాలు) ద్వారా దర్శించుకునే అరుదైన అవకాశం లభించడంతో తెల్లవారుజామునుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

ముక్కోటి ఏకాదశి ప్రాశస్త్యం:

ఆషాడ శుద్ధ ఏకాదశి నాడు పాలకడలిలో యోగనిద్రకు ఉపక్రమించిన శ్రీమన్నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటారని శాస్త్రోక్త విశ్వాసం. ఈ మేల్కొన్న స్వామిని దర్శించుకునేందుకు పుష్యమాస శుక్లపక్ష ఏకాదశి నాడు ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారని పురాణాలు చెబుతాయి. అందుకే ఈ పర్వదినాన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. నేడు చేసే దర్శనం పాపక్షయంతో పాటు మోక్ష మార్గాన్ని ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం.

సప్త ద్వార దర్శనం – ఆధ్యాత్మిక ప్రయాణం:

ఈ ఒక్కరోజే భక్తులు ఏడు ద్వారాలు దాటి స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంటుంది. ఈ సప్త ద్వారాలు శ్రద్ధ, భక్తి, నియమం, సేవ, త్యాగం, ధ్యానం, జ్ఞానం వంటి ఆధ్యాత్మిక మార్గాలకు ప్రతీకగా పండితులు వివరిస్తున్నారు. ఒక్కొక్క ద్వారం దాటుతూ భక్తుడు ఆత్మశుద్ధిని పొందుతాడని విశ్వసిస్తారు.

తెల్లవారుజామునే దివ్య పూజలు:

నేడు ఉదయం 1 గంటలకు స్వామివారికి పంచామృత నవకలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు ఉత్సవమూర్తి వైకుంఠ ద్వారాల ద్వారా ఆలయంలోకి ప్రవేశించగా, గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.ఆలయ ఫౌండర్ – చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దీపారాధన, తులసి లక్ష పుష్పార్చన, సప్త హారతులు వైభవంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు సుదర్శన నృసింహ హోమం నిర్వహించగా, హోమాగ్ని సాక్షిగా భక్తులు సంకల్పాలు చేసుకున్నారు.



నిరంతర దర్శనం – ప్రసాద వితరణ:

ఉదయం 6:30 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు సప్త ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు. దర్శనానంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

చైర్మన్ మల్లారపు లక్ష్మి నారాయణ... సందేశం:

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ,"ముక్కోటి వైకుంఠ ఏకాదశి భక్తుల జీవితంలో అత్యంత పవిత్రమైన రోజు. సంవత్సరంలో ఒక్కరోజే వైకుంఠ ద్వారాలు తెరుచుకునే ఈ దివ్య ఘడియలో భక్తులకు సప్త ద్వార దర్శనం కల్పించడం మా అదృష్టం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాస్త్రోక్తంగా పూజలు, ఏర్పాట్లు చేశాం. ఈ దర్శనం ద్వారా ప్రతి భక్తుడి జీవితంలో శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు.

భక్తుల రద్దీ – పటిష్ట భద్రతా చర్యలు:

ముక్కోటి వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేసి ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, కీసర సీఐ ఆంజనేయులు, జవహర్ నగర్ ట్రాఫిక్ సీఐ శివశంకర్, ఎస్సై శ్రీనివాస రెడ్డి క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పటిష్ట చర్యలు తీసుకున్నారు.

భక్తుల అనుభూతి:

సప్త ద్వారాలు దాటి స్వామివారిని దర్శించుకున్న భక్తులు "నేడు చీర్యాల క్షేత్రమే భూలోక వైకుంఠంగా మారింది" అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సమేతంగా దర్శనం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని అనుభూతిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

★ ప్రజల సమస్యలను ఓపికగా విని వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ధారూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధారూర్ సర్కిల్ పరిధిలోని ధారూర్,బంట్వారం మరియు కోట్ పల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్లలోని రికార్డులను,క్రైమ్ రిజిస్టర్లను, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలను పర్యవేక్షించి,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.ఆమె పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా స్టేషన్‌లో ఎలాంటి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకూడదని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా చూడాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రజలతో మమేకమై పనిచేస్తూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘు రాములు, బట్వారం ఎస్ఐ పి.విమల,కోట్ పల్లి ఎస్ఐ శైలజ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తన పుట్టిన గ్రామ పాఠశాల విద్యార్థులకు పలు వస్తువులు అందజేయడం సంతోషకరంగా ఉంది : చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి




మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః చౌటుప్పల్ ఏసిపి ( బురుగుపల్లి నివాసి )పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి బూరుగుపల్లి విద్యార్థులకు ఉచితంగా షు. స్పోర్ట్స్ డ్రెస్. పలకలను 40 మంది విద్యార్థులకు అందజేశారు. సోమవారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి నూతన సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎన్నికల భాగంగా వరప్రసాద్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామి ప్రకారం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫారం. మరియు శూస్ లు, శక్స్ మరియు స్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన ఊరు మన సారు మధుసూధన్ రెడ్డి రావడం జరిగింది.ఏసీపీ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బూట్లు స్పోర్ట్స్ డ్రెస్ లు స్లెట్ లు ఇవ్వడం జరిగింది. గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఉండాలని ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజలలో కొంతసేపు కలిసి మెలిసి మాట్లాడారు.మధుసూధన్ రెడ్డి సార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మన ఊరు తరపున నా తరపున విద్యార్థి విద్యార్థినుల తరపున ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలోఉప ర్పంచ్ ప్రభు దాస్. ప్రధానోపాధ్యాయులు వీరేశం. ఉపాధ్యాయురాలు ప్రమీల పంచాయితీ కార్యదర్శి సప్న గ్రామస్థులు విద్యార్థులు గ్రామస్తులందరూ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- జీవన నైపుణ్యాలు, లింగ సమానత్వంపై బాయ్స్ 4 చేంజ్ సంస్థ అవగాహన శిబిరాలు
- గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవగాహన శిబిరం
- ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.సుందర్ రాజ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):సామాజికంగా వెనుకబడిన పిల్లలను చదువులోకి తీసుకురావడానికి, సమానత్వంపై అవగాహన కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ, జీవన నైపుణ్యాలు,లింగ సమానతపై వాయిస్ 4 బాయ్స్ సంస్థ అవగాహన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రాజ్ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో బాయ్స్?4 సంస్థ భాగంగా 4 చేంజ్ పేరుతో ఈ నెల 21 నుండి నేటి వరకు నిర్వహించే కార్యాచరణాత్మక శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాయిస్ 4 బాయ్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం సామాజికంగా వెనకబాటు నుండి తీసుకువచ్చేందుకు సాధ్యమని, బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే, వారు ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోందని అందుకే, ప్రతీ సంవత్సరం వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బాయ్స్ 4 చేంజ్ ఫౌండర్ అనూష భరద్వాజ్ మాట్లాడుతూ...ఇంటి వద్ద ఉన్న ఆటంకాలను అధిగమించి, బాలురు ఇప్పుడు నిజమైన సమానత్వ దృక్పథం ఉన్న వ్యక్తులుగా చాలా ఎదిగారు. కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిన తర్వాత, వారు తమ సోదరీమణులు విద్యను కొనసాగించేందుకు, చిన్న వయస్సులో వివాహాలను ఆలస్యం చేయడానికీ, గృహ హింసకు వ్యతిరేకంగా నిలబడడానికీ చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందము రాజేందర్ ,గోపాల్, రమేష్, సతీష్, రాజు, నర్సింలు, శ్రీకాంత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వరుసగా ఐదవ వేతన ఒప్పందం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : మూడు సంవత్సరాల కాలవ్యవధి గల వేతన ఒప్పందంలో ప్రతి కార్మికునికి, ప్రతినెల రూపాయలు రూ.12,000 పెరిగే విధంగా రంగారెడ్డి జిల్లా మాజి డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షులు కె.యం. ప్రతాప్ కృషి చేశారు. అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రంగారెడ్డి నగర్, ఐ.డి.ఏ కూకట్ పల్లి, ఒప్పందం సోమవారం టి.అంజయ్య కార్మిక భవన్ లో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ జే. శ్యాంసుందర్ సమక్షంలో, కలిసి కార్మిక యూనియన్ నూతన వేతన ఒప్పందాన్ని చేశారు.

# బుద్దారంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌కు సన్మానం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 29): పెద్దేముల్ మండల బుద్దారం గ్రామంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లక్ష్మప్ప, ఉప సర్పంచ్ మెగులమ్మ, పంచాయతి కార్యదర్శి శ్రావన్‌కుమార్‌తో పాటు పలువురికి గ్రామ పంచాయతి, డ్వాక్ర సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.అదేవిదంగా బుద్దారం గ్రామం నుండి పెద్దేముల్ కు బదిలి అయిన లక్ష్మన్ సీసీ గారికి, కొత్తగా వచ్చిన సీసీ స్వప్న గారికి ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విఓ స్వరూప, విఓఏ జగ్గప్ప గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటుల్లో ఉండి సేవ చేసిన వారిని ప్రజలు ఎన్నడు మరువబోరన్నారు.



# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా -సర్పంచ్ అల్లె ఐలయ్య యాదవ్

**లష్కర్ గూడలో అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం**





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : లష్కర్ గూడ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేసి.. ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ అల్లె ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని లష్కర్ గూడ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం పంచాయతీ ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీఓ జగదీష్, ఎంపీవో మధుసూదన చారిలు ప్రత్యేక అధికారులుగా హాజరై సర్పంచ్ ఐలయ్య, ఉప సర్పంచ్ కరిమళ రాజు, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీడీఓ శ్రీవాణి, మాజీ జడ్పీటీసీ బింగిదేవాదాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి.. గ్రామానికి మరింత అభివృద్ధి చేసి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అధికారుల సమన్వయంతో గ్రామాభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. సమిష్టి భాగస్వామ్యంతో గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ ఆదర్ష పంచాయతీగా నిలబెడుతానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్షి శివ ప్రసాద్, పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జోరుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు..



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:29):. మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంధ్రం పల్లి రాజు తెలిపారు. సోమవారం నాడు ఉదయం పెద్ద ఎలిక్కి చర్ల లో సయ్యద్ పర్వినా బేగం, నజియ బేగం ల ఇందిరమ్మ ఇళ్ల కు స్లాబ్ వేస్తున్న సందర్భంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుమగల్ల శ్రీనివాస్,సయ్యద్ ఇద్రిస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టి ఇప్పటికీ 140 సంవత్సరాలు అయిందని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకోసమే పుట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఐద్రిస్ గుర్తుచేశారు. గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామములో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆయన విమర్శించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున ఇళ్లు ప్రతి లబ్ధిదారులకు సొంతింటి కళ సాకారం అవుతుందని ఆయన అన్నారు. అలాగే మన ప్రభుత్వ రంగ సంస్థ ల చెర్మెన్ ఎమ్మెల్యే శంకరన్న ఈ గ్రామానికి అదనంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. మన ఎమ్మెల్యే శంకరన్న కు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజాహి ద్, సయ్యద్ అజీమ్, శ్రీను, అమీర్, రామకృష్ణ, లక్ష్మయ్య, సంజీవయ్య, అంతయ్య, జంగయ్య, ప్యటా రాములు, ప్రవీణ్, మోగులయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి...

## -జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)సోమవారం షాబాద్ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడెం గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పోలేపల్లి సందీప్, ఉపసర్పంచ్ శరత్ కుమార్ తో పాటు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన రెడ్డి పాల్గొన్నారు. మధుసూదన్ రెడ్డి పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సమస్యలపై సర్పంచులు నిరంతరం కృషి చేస్తూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, నూతన సర్పంచులు గుండాల అశోక్( షాబాద్), ఈగ ప్రభాకర్ రెడ్డి (అంతారం), స్వరూప మహేందర్ గౌడ్ (నాగర్ గూడ) కుమ్మరి లావణ్య చెన్నయ్య (సంకపల్లి గూడా) తాళ్ల మాణిక్యం గౌడ్ ( తాళ్లపల్లి) షాబాద్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ దండు రాహుల్, సర్దార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి ,మాజీ సర్పంచులు బేగరి ఆంజనేయులు, బండ సతీష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, సుభాష్ రెడ్డి ,గౌరీశ్వర్ ముదిరాజ్, శేఖర్, శాగంటి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, కావలి శ్రీరాములు, సత్తయ్య గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సా నాయక్ ఉపాధ్యాయునిగా అందించిన సేవలు మరువలేనివి

▸▸ నర్సా నాయక్ లాంటి గురువులే సమాజానికి నిజమైన మార్గా దర్శకులు

▸▸ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబరు 29): సమాజంలో మార్పు తీయడంలో విద్యార్థులను దేశ ఉత్తమ పౌరులుగా ఉన్నత అధికారులుగా, నాయకులుగా తీర్చి దిద్ది గుణం ఒక ఉపాధ్యాయుడి పైననే ఉంటుందని అలాంటి ఉపాధ్యాయుడు నరసనాయక్ పదవి విరమణ పొందడం ఎంతో బాధాకరం భావితరానికి బాటలు వేసే ఓ ఉపాధ్యాయుడు పదవి విరమణ పొందడంతో సోమవారం నర్స నాయక్ స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించి న్న తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెంగోల్ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనను ముందుగా ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా నర్సా నాయక్ అందించిన సేవలు మరువలేనివి..నర్సా నాయక్ లాంటి గురువులే సమాజానికి నిజమైన మార్గదర్శకులు అన్నారు. ఉపాధ్యాయుడిగా నర్సా నాయక్ అందించిన సేవలు మరువలేనివని పైలెట్ రోహిత్ రెడ్డి గారు అన్నారు. నర్సా నాయక్ లాంటి గురువులే సమాజానికి నిజమైన మార్గదర్శకులని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ నాయకులు నర్సింలు, శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ నరేందర్ గౌడ్, సలీం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణి, మైనారిటీ అధ్యక్షులు యూనిస్ యుటిఎఫ్ నాయకులు నారాయణ గౌడ్,శ్రీనివాస్, మధుసూదనరెడ్డి, నరసింహారెడ్డి అంజిలప్ప, పాల్గొన్నారు.

# కీసర సర్కిల్‌లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

★ శానిటేషన్, ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి : డీసీ ఎన్. వసంత



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 29): జిహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ, కీసర, జవహర్ నగర్, శామీర్‌పేట కార్యాలయాల అధికారులతో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలో శానిటేషన్ నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అలాగే 29.12.2025 నుంచి 31.01.2026 వరకు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని, వీధుల శుభ్రత, చెత్త సేకరణ, డ్రెయినేజీ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని పేర్కొన్నారు. అన్ని కార్యాలయాలు సమన్వయంతో పనిచేసి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పైలెట్ రోహిత్ రెడ్డి భరోసా



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): మండలం పరిధిలోని గొరేపల్లి సర్పంచ్ లక్ష్మి అత్తమ్మ హన్మమ్మ అనారోగ్యానికి గురవగా పైలెట్ రోహిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శివప్ప తల్లి రత్నమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి శివప్ప కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు రవీగౌడ్, శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లేశం, విక్రాంత్ తదితరులు ఉన్నారు.

# బడంగ్‌పేట్ సర్కిల్‌లో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

**- డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు కీలక ఆదేశాలు   - డివిజన్‌ల వారీగా పారిశుద్ధ్య పనులు పటిష్టం చేయాలి**





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శంషాబాద్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు బడంగ్ పేట్ సర్కిల్ -16 డిప్యూటీ కమిషనర్ టీ ఎస్ వి ఎన్ త్రిల్లేశ్వర్ రావు శానిటేషన్ సిబ్బందితో అన్ని డివిజన్‌లలో శుభ్రత చర్యలు క్రమబద్ధంగా అమలు చేయాలని సూచించారు.డివిజన్‌ల వారీగా ప్రత్యేక శుభ్రత చర్యలుబడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని డివిజన్ నెం.57 మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది నిత్య పర్యవేక్షణ డివిజన్ నెం.58 ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు, డ్రెయిన్ల శుభ్రతడివిజన్ నెం.59 రోడ్లు, గల్లీలలో చెత్త తొలగింపుడివిజన్ నెం.60, వెట్ ? డ్రై వేస్ట్ వేరు చేయడం డివిజన్ నెం.61, 62 కాలనీలు, బస్తీలలో శుభ్రత డ్రైవ్ లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.

ప్రతి ఇంటి వద్ద వెట్ చెత్త, డ్రై చెత్త వేరు చేసి సేకరించాలి అని స్పష్టం చేశారు. శానిటేషన్ వాహనాల ద్వారా చెత్తను సమయానికి తరలించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు.

డ్రెయిన్లు, మురుగు కాలువలపై దృష్టి

డ్రెయిన్లు ఎక్కడా మూసుకుపోకుండా నిరంతరం శుభ్రం చేయాలని, మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల నివారణ చర్యలు కూడా పటిష్టంగా చేపట్టాలని సూచించారు.అధికారుల సమన్వయంతో పర్యవేక్షణ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఈఈలు, ఏఈలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, శానిటేషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోజువారీ పనులపై నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు.ప్రజల సహకారం అవసరంశుభ్రమైన బడంగ్‌పేట్ సర్కిల్ లక్ష్యంగా ప్రజలు కూడ చెత్తను రోడ్లపై వేయకుండా, మున్సిపాలిటీ సూచనలు పాటించాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

నిర్లక్ష్యం సహించేది లేదు

శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని బిఎంసి సర్కిల్ డిసి త్రిల్లేశ్వర్ రావు హెచ్చరించారు.

# బాలాపూర్‌లో ఎం డీ ఎం ఏ డ్రగ్స్ గుట్టు రట్టు

**-బెంగళూరు నుంచి మత్తు పదార్థాల అక్రమ రవాణా.. - 1.6 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం నిందితుడిపై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు**

బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):విశ్వసనీయ సమాచారం మేరకు బాలాపూర్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిందితుడు నాగిడి జనకిశ్రీరామ్ ను

పట్టుకున్నారు.అతని వద్ద నుంచి 1.6 గ్రాముల ఎండీఎంఏ (నార్కోటిక్ డ్రగ్) ను స్వాధీనం చేసుకున్నారు.బాలాపూర్ పోలీసుల చాకచక్యంతో మత్తు పదార్థాల అక్రమ వ్యాపారం మరోసారి వెలుగులోకి వచ్చింది. (ఎండీఎంఏ) అనే నిషేధిత మత్తు పదార్థాన్ని విక్రయిస్తున్న ఓ యువకుడిని బాలాపూర్ పోలీసులు పట్టుకుని, అతనిపై కేసు నమోదు చేసి న్యాయ రిమాండ్‌కు తరలించారు. బాలాపూర్ సి ఐ సుధాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం..ఏ1 నాగిడి జానకి శ్రీరామ్ (23)నివాసం కొండాపూర్, హైదరాబాద్,

స్వస్థలం భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, జానకి శ్రీరామ్ తన స్నేహితుడు కౌశల్ నుంచి బెంగళూరు నుండి ఎండీఎంఏ మత్తు పదార్థాన్ని తెప్పించుకున్నాడు. అనంతరం తన మరో స్నేహితుడు విశ్వతో కలిసి ఆ డ్రగ్స్‌ను స్వయంగా వినియోగిస్తూ, అవసరమున్న కస్టమర్లకు విక్రయించి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ వ్యాపారానికి పాల్పడినట్టు తేలిందని పేర్కొన్నారు.టిప్‌ఆఫ్‌తో పట్టుబడిన నిందితుడు

విశ్వసనీయ సమాచారం మేరకు బాలాపూర్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిందితుడిని పట్టుకున్నామన్నారు. నిందితుడిపై సంబంధిత నార్కోటిక్ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు, కోర్టులో హాజరు పరచి న్యాయ రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడితో పాటు అతని స్నేహితులు కౌశల్, విశ్వ ప్రస్తుతం పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దింపామని సి ఐ వెల్లడించారు.

నగరంలో యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని ఎో లీ స ౦ ల ౦ హెచ్చరించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.



# పదోన్నతులు త్వరితగతిన పూర్తి చేయాలంటూ వినతి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ మినిస్టీరియల్ ? గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (మెడికల్ ? హెల్త్ డిపార్ట్‌మెంట్) సోమవారం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ? ఫ్యామిలీ వెల్ఫేర్, తెలంగాణ కార్యాలయ అధికారులను కలిశారు. ఆఫీస్ సూపరింటెండెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు పదోన్నతులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంపై చర్చించి, వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.ఈ సమావేశంలో, ప్రభుత్వం లేదా గౌరవ హైకోర్టు నుండి గాని పదోన్నతులపై ఎలాంటి నిషేధ ఉత్తర్వులు లేకపోయినా, ఖాళీలు స్పష్టంగా ఉన్నప్పటికీ, ఆఫీస్ సూపరింటెండెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు పదోన్నతులు ఎక్కువ కాలంగా ఆలస్యం అవుతున్నాయని అసోసియేషన్ స్పష్టం చేసింది. సంబంధిత రిట్ పిటిషన్ పరిష్కారమైన తరువాత కూడా, పదోన్నతుల ఫైల్ వివిధ దశలలో పెండింగ్‌లోనే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కాలాన్ని అభ్యంతరాలు, లోపాలు పరిష్కరించడానికి సమర్థవంతంగా ఉపయోగించుకోలేదని, దాంతో మరింత ఆలస్యం జరిగిందని పేర్కొంది.ఈ ఆలస్యాల వల్ల, అనేక మంది అర్హులైన ఆఫీస్ సూపరింటెండెంట్లు నెలల తరబడి పదోన్నతుల కోసం ఎదురుచూస్తుండటం, జిల్లా మరియు జోనల్ స్థాయిల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల కొరత ఏర్పడటం, మినిస్టీరియల్ సిబ్బందిపై పనిభారం పెరగటం, అలాగే ఉద్యోగుల కెరీర్ నిలిచిపోవడం వంటి తీవ్రమైన పరిపాలనా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అసోసియేషన్ వివరించింది. ఇప్పటికే 20242025 ప్యానెల్ సంవత్సరం నష్టం జరిగిందని, కొంతమంది ఉద్యోగులు




పదోన్నతులు పొందకుండానే రిటైర్ అయ్యారని కూడా అసోసియేషన్ గుర్తుచేసింది.అదేవిధంగా, డిపి హెచ్ఎఫ్డబ్ల్యూ కార్యాలయ స్థాయిలో ఆరు నెలలకుపైగా పెండింగ్‌లో ఉన్న ఇతర మినిస్టీరియల్ కేడర్ ఫైళ్లపై కూడా అసోసియేషన్ దృష్టికి తీసుకొచ్చింది. వీటిలో ముఖ్యంగా జీఓ నెంబర్. 190, జి ఏ (ఎస్ పి ఎఫ్ టి.) డిపార్ట్మెంట్., తేదీ 16-09-2025 ప్రకారం డిప్యూటేషన్ ఆర్డర్ల జారీ, సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఏ ఏ ఎస్) మంజూరు, లీవ్ శాంక్షన్, విజిలెన్స్‌కు సంబంధించిన ఫైళ్లు ఉన్నాయి. ఇవన్నీ డిపి హెచ్ఎఫ్ డబ్ల్యు పరిపాలనా పరిధిలోనే ఉన్నప్పటికీ ఆలస్యం కావడం వల్ల ఉద్యోగులకు ఆర్థిక నష్టం, నిలకడలేని పరిస్థితి మరియు అనవసరమైన కష్టాలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ పేర్కొంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, ఇతర సేవా అంశాల పరిష్కారానికి అసోసియేషన్ తన పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు.

# 2025లో 702 కేసులు నమోదు

**★ జిల్లా మధ్య నిషేధ, ఆబ్కారీ అధికారి విజయభాస్కర్**



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః 2025 సంవత్సరంనకు గాను వికారాబాద్ జిల్లా లో ఎక్సైజ్ శాఖ మొత్తం (702) కేసులు నమోదు చేసి (322) మంది ని అరెస్ట్ చేయడం జరిగిందని అని జిల్లా మధ్య నిషేధ మరియు ఆబ్కారీ అధికారి విజయభాస్కర్ తెలిపారు. కేసులలో స్వాధీనంచేసుకున్న నిషేధిత పదార్థాల వివరాలు:-నాటు సారా : 336 లీటర్లు,బెల్లం ఊట : 6905 లీటర్లుస్వాధీనం చేసుకున్న బెల్లం : 146 కిలోలునాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ : 225.2 లీటర్లుఎండు గంజాయి : 121.53 కిలోలుగంజాయి మొక్కలు : 110 మొక్కలుక్లోరల్ హైడ్రేట్ : 72.5 కిలోలుడ్యూటీ పైడ్ మద్యం : 254 లీటర్లుబీరు : 127 లీటర్లుకల్లు : 2990 లీటర్లు10 వాహనాలు జప్తు చేసి కేసులు నమోదు చేయడమైనది.మరియు వివిధ కేసులలో మొత్తం 351 మందిని బైండోవర్ చేయడం జరిగినది .ప్రభుత్వ నిషేదిత నాటు సారా , మాధక ద్రవ్యాల విషయం లో నివారణకు తెలంగాణ ప్రభుత్వం, వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఎంతగానో కృషి చేస్తుంది మరియు నిక్కచ్చి గా వ్యవహరిస్తుంది ప్రజలు అందరు సహకరించాలన్నారు. ఎవరైనా రైతులు పంట పొలాలలో గంజాయి ని పండించిన వారికీ రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాలు రాకుండా జిల్లా కలెక్టర్‌కి నివేదించడం జరుగుతుందన్నారు. ఎటువంటి మాదకద్రవ్యాల ఇతర సమాచారం కలిగి ఉన్న తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ముగ్గురు పిల్లలతో గృహిణి అదృశ్యం

**మీర్‌పేట్‌లో కలకలం, లుక్‌ఔట్ నోటీసు జారీ- తల్లిపిల్లల ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముగ్గురు చిన్న పిల్లలతో కలిసి ఓ గృహిణి అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, లుక్‌ఔట్ నోటీసు జారీ చేసి దర్యాప్తు చేపట్టారు. మీర్ పేట్ సిఐ శంకర్ కుమార్ నాయక్ వెల్లడించిన వివరాలు...

అదృశ్యమైన మహిళ మీర్ పేట్లోని భూపేష్ గుప్తా నగర్ ప్రాంతానికి చెందిన అనుపమ(26) గృహిణిగా పోలీసులు గుర్తించారు.ఆమెతో పాటు ఆమెకు చెందిన ముగ్గురు పిల్లలు కూడా అదృశ్యమైనట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

పోలీసుల వివరాల ప్రకారం,గత కొన్ని రోజులుగా గృహిణి, ఆమె ముగ్గురు పిల్లలు గౌతమ్ (8),మహేంద్ర (6),మాధవి( 4) ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి లుక్‌ఔట్ నోటీసు విడుదల చేశారు.

పోలీసుల చర్యలు

ఈ ఘటనపై మీర్‌పేట్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,బంధువుల ఇళ్లు పరిచయస్తుల వివరాలు

బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా

గాలింపు చర్యలు చేపడుతున్నారని ఎస్హెచ్ఓ శంకర్ తెలిపారు.అదృశ్యమైన గృహిణి లేదా ఆమె ముగ్గురు పిల్లల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా మీర్‌పేట్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.కుటుంబ సభ్యుల ఆందోళన

ముగ్గురు చిన్న పిల్లలతో గృహిణి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పిల్లల భద్రతపై భయం వ్యక్తం చేస్తూ, వీలైనంత త్వరగా వారిని గుర్తించాలని,పోలీసులు ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని, త్వరలోనే ఆచూకీ కనుగొంటామని ఆయన తెలిపారు.

# చిత్ర కవితా సౌరభం గ్రంధావిష్కరణ

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : ప్రముఖ సాహితీ వేత్త శ్రీఅలంకారం వెంకట రమణరాజు రచించిన చిత్ర కవితా సౌరభం గ్రంధావిష్కరణ సభ సాధన సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డా. ఏల్చూరి మురళీధరరావు పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరించారు . రచయిత రమణరాజు ఎంతో క్రృషిచేసి తెలుగు సాహిత్యంలోని చిత్ర కవితలు తమిళ, కన్నడ, తమిళ, సంస్కృతం వంటి ఎనిమిది భాషల్లో రూపొందించిన గ్రంథాలను ప్రతి తెలుగు విద్యార్థి చదవాలని సూచించారు. పుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలని పేర్కొన్నారు.